## రాజకీయ సుడులు

5వ పేజీ తొరవ

మాత్రం అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆలోచనతో తిరుపతి పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు మండలాలలో తన పర్యటనలు అరకొరగా జరుపుతూ తన ఉనికిని చాటుకుంటున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయోకాని నేతల హడావుడి మాత్రం సూళ్లూరు పేటలో జాస్తయ్యింది.

### రుణాల మంజూరులో అవకతవకలు

కోవూరు పినాకిని గ్రామీణ బ్యాంకు మేనేజర్ నియమ నిబంధనలు తుంగలో త్రొక్కి అనర్హులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు గగ్గోలుగా వుంది. తనను అన్నిరకాలుగా సంతృప్తి పర్చిన వారికే రుణాలు మంజూరులో అగ్రతాంబూలమిస్తున్నట్లుంది. కోవూరులోని కోనేటి కయ్యలు ప్రాంతానికి చెందిన ఒక మహిళ గతంలో పిఎంఆర్‌వై పథకం ద్వారా అగరవత్తుల తయారీకి ఋణం పొందగా, మళ్లీ పినాకినీ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అదే పరిశ్రమకు లక్ష రూపాయలను ఖాదీ గ్రామీణ పరిశ్రమలో పద్దులో ఋణం మంజూరు చేశారు. జిల్లాకు చెందని బెల్లంకొండ రమేష్ అనే వ్యక్తికి ఇనమడుగు సెంటర్‌లో వున్నట్లు రికార్డు సృష్టించి ప్రత్యేకంగా లోను మంజూరు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీలో వున్న ఒక మహిళలకు చీరల వ్యాపారానికి ఎటువంటి సెక్యూరిటీ లేకుండా లోను మంజూరు చేశారు. లోన్లు మంజూరు చేస్తానని మహిళల పట్ల ఈ మేనేజర్ చనువు పెంచుకొని చేస్తున్న అసభ్య చేష్టల పట్ల కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్యాంకు ఛైర్మన్ తీరిక చేసుకొని ఒకసారి బ్యాంకును సందర్శించి రికార్డులు పరిశీలిస్తే అన్ని విషయాలు బయపడతాయి.

### బోగోలు గ్యాస్ ఏజెన్సీ దోపిడీ

బోగోలు గ్రామంలో వున్న జె.వి. గ్యాస్ ఏజెన్సీ హెచ్.పి. వంట గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. 267.50 రూపాయలకు సిలిండర్ విక్రయించాల్సి వుండగా గోడౌన్ దగ్గర డెలివరీ తీసుకున్న సిలిండర్‌కు 275.50 పైసలు తీసుకొంటున్నారు. డోర్ డెలివరీ చేస్తే పదినుంచి పదిహేను రూపాయలు అధికంగా అడుగుతున్నారు. నెలలో ఐదారురోజులు పాటు సిలిండర్లు మామూలు ధరలకు విక్రయిస్తూ, తర్వాత స్టాకులేదని 300 రూపాయలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. పౌర సరఫరాలశాఖ ఉన్నతాధికారులు ఒక సారి ఏజెన్సీని తనిఖీ చేస్తే పరిస్థితులు మెరుగుపడతాయి.

### బ్లాక్ మార్కెట్‌కు రేషన్ సరుకులు

బోగోలు మండలంలో చౌక ధరల దుకాణాలద్వారా అందించాల్సిన నిత్యావసర వస్తువులన్నీ బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. మండలంలోని అందరు డీలర్లు నెల చివరి వారంలో సరుకులు పంపిణీ చేస్తున్నారు. మూడో రోజుకు సరుకులు అయిపొయ్యాయంటూ మొత్తం సరుకులు బ్లాక్ మార్కెట్‌లో అమ్మేస్తున్నారు. రేషన్ షాపులోని 50 కిలోల బియ్యం బస్తా బ్లాక్‌లో 430 రూపాయలు, కిరోసిన్ లీటరు 13 రూపాయలకు అమ్ముతున్నారు. బోగోలు, నాగులవరం, చెన్నారెడ్డిపాళెం గ్రామంలో ఒకే వ్యక్తి అన్ని రేషన్ షాపులు నడుపుతున్నాడు. రెవిన్యూ అధికారులు సహకారం వల్ల ఈ బ్లాక్ మార్కెట్ వ్యాపారం సజావుగా సాగిపోతున్నది.

### బుచ్చి టీచర్‌కు జాతీయ అవార్డు

బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగమాంబాపురంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సి.హెచ్. వెంకట నారాయణకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డ్ లభించింది. సెప్టెంబర్ 5వతేది న్యూఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వెంకటనారాయణకు, రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఈ అవార్డును అందజేస్తారు. 1967లో ఉపాధ్యాయ వృత్తిలోచేరిన వెంకటనారాయణ 1999 మండలస్థాయిలో, 2000జిల్లాస్థాయిలో, 2001లో రాష్ట స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డ్ పొందారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన వెంకట నారాయణ ప్రవృత్తి రీత్యా కవిత్వం రాయడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. అవార్డు వచ్చిన సందర్భంగా జమీన్‌రైతు విలేఖరితో మాట్లాడుతూ సమాజంలో అక్షరాస్యత పెరిగితే అజ్ఞానం దూరమవుతుందని, తాను ఇదే కార్యక్రమంలో ప్రాణమున్నంత వరకు నిమగ్నమై వుంటానన్నారు.



కర్నూల్‌లో జరిగిన ప్రసూతి వైద్యుల రాష్ట్ర సదస్సులో సహజ కాన్పుల విషయమై పరిశోధనాత్మక పత్రాన్ని సమర్పించి బహుమతి గెల్చుకొన్న నెల్లూరు ప్రసూతి వైద్యురాలు డాక్టర్ అండాళ్, ఎమ్మెల్యే ఎస్వీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా దాన్ని అందుకొంటున్న దృశ్యం.

శ్రద్ధాంజలి

మంచి మనిషి, పరోపకారి, మమతాను రాగాలకు నిలువెత్తు దర్పణం, మా అల్లుడు



జననం: 07.07.1968

మరణం: 21.08.2003

నెల్లూరు శ్రీనివాసులురెడ్డి

ఆగష్టు 21తేది మమ్ములీడి స్వర్గస్తులయ్యారు. వారి ఆకస్మిక మరణం
మా హృదయాలను కలచి వేసింది. వారు మా నుంచి భౌతికంగా దూరమైనా
మా హృదయాలలో చిరంజీవిగానే వుంటారు. వారి పవిత్రాత్మకు చిరశాంతిని కలుగజేయమని
ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం.

బాధాతప్త హృదయాలతో...

మామ: పోలు మాలకొండారెడ్డి
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది 04.09.2003 గురువారం నాడు నెల్లూరు
శాంతినగర్‌లోని వారి స్వగృహం నందు జరుగును

4వ వర్థంతి



శ్రీ శ్రీ [illegible] గారు

జననం 26.1.1942 మరణం 3.9.1999

మీరు మా నుండి దూరమై
4సం॥లు గడచినా
మీ జ్ఞాపకాలతో నిత్యం స్మరిస్తూ..
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తున్నా

కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore